# నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

• రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి
• మూసీ రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేసింది గత సర్కార్ కాదా? : మంత్రి పొన్నం



**మన తెలంగాణ**/నాంపల్లి : రానున్న నాలుగేళ్ల లో రాష్ట్రంలోని అర్హులైన పేదలకు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఇళ్ల కేటాయింపులు ఇందులో కుల, మత, రాజకీయాలకతీతంగా ఇవ్వడమే సర్కార్ ఆశయమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు రెండు గదుల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి భేషజాలకు పోకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధులు అడిగి తీసుకుంటామని అన్నారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి ఇళ్లను మంజూరు చేయాలని ఈ దిశగా కేంద్ర హౌసింగ్ సంయుక్త కార్యదర్శిని కోరినట్లు తెలిపారు. గత సర్కార్ పేదల గురించి కనీస ఆలోచన చేయలేదని, పైన పటారం, లోన లొటారం అన్నట్లు వ్యవహరించిందని ఆరోపించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. విపక్షాలు పలు రకాలుగా అడ్డుకునే యత్నం చేసినా ఏదీ ఆగదని పేర్కొన్నారు. పదేళ్లలో బిఆర్‌ఎస్ చేయలేని పనులను తాము కేవలం 10 నెలల్లోనే చూపించామని, ఇది చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ కాదు.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల జీవనోపాధి, వారి జీవితాలను మెరుగుపర్చేందుకే తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మూసీ మురుగులోనే పేదలు బతకాలని బిఆర్‌ఎస్ కోరుకుంటుందా అని ఆయన ప్రశ్నించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర సర్కార్ ఏ కార్యక్రమం చేపట్టినా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. మూసీ పునర్జీవంపై అనేక అభాండాలు వేస్తున్నారని, అక్కడున్న పేదలను అక్కడే వదిలేస్తారా? ప్రశ్నించారు. మూసీ రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేసింది గత సర్కార్ కాదా అని నిలదీశారు. పరివాహక ప్రాంత వాసులకు రెండు గదుల ఇళ్ల కేటాయింపులు. మెప్మా ద్వారా ఉపాధి అవకాశాలు, పిల్లలకు చదువులు, పలు రకాల సౌకర్యాలు కల్పిస్తుంటే వారు ఓర్వలేకపోతున్నారని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ఏలుబడిలో రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసి, మరో రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టిన ఘనతకు దక్కించుకుందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, గోషామహల్ ఎంఎల్‌ఎ రాజాసింగ్, శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేశ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



## నగరానికి దక్షిణాన గోల్ఫ్ సిటీ ఏర్పాటు

• పదివేలమందికి ఉపాధి : ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

**మన తెలంగాణ** / హైదరాబాద్ : ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా(పిజిఎ), స్థానిక భాగస్వామి స్టోన్ క్రాఫ్ట్‌తో కలిసి సిటీ దక్షిణాన విస్తారమైన గోల్ఫ్ సిటీని నిర్మించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అమెరికాటెక్సస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో ప్రధాన కేంద్రంగా ఉన్న పిజిఎ ప్రతినిధి బృందం శనివారం ఆయనతో సచివాలయంలో భేటీ అయింది. తెలంగాణా ప్రభుత్వం తమకు సహకరిస్తే గోల్ఫ్ కోర్టులు, నివాస సముదాయాలు, హోటళ్లు, వినోద పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి పిజిఎ, స్టోన్ క్రాఫ్ట్ సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని వెల్లడించారు. పిజిఏ ప్రస్తుతం ముంబయిలో షాపూర్జీ పల్లోంజి సంస్థతో కలిసి గోల్ఫ్ సిటీ నిర్మాణం చేపడుతోందని ఆయన తెలిపారు. ఇక్కడ స్టోన్ క్రాఫ్ట్ భాగస్వామ్యంతో భారీ పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిందని వివరించారు. గోల్ఫ్ సిటీ నిర్మాణం పూర్తయితే వచ్చే పదేళ్లలో పదివేల మందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి మానస పుత్రిక ఫోర్త్ సిటీలో ఎటువంటి కాలుష్యం వెలువడని నెట్‌జీరో సిటీని నిర్మిస్తుందన్నారు. నిర్మాణాలకు మూడింతలు ప్రకృతి వనాలను పెంచడం ద్వారా ఆహ్లాదకర నివాస ప్రదేశాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సంస్థలు తమ ప్రెజెంటేషన్ లో వెల్లడించినట్టు చెప్పారు. పిజిఏ కన్సార్టియం దాదాపు 200 ఎకరాల్లో '18 హోల్' ప్రామాణిక గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేస్తుంది. ఇది వినియోగంలోకి వస్తే దక్షిణ భారత దేశంలోనే మొట్ట మొదటిది అవుతుందన్నారు. మియావాకి పద్ధతిలో అడవిని పెంచడం ద్వారా సహజ సిద్ధమైన దెక్కన్ శిలలకు, స్థానిక నీటి వనరులకు ఒక అలంకార ప్రాయమవుతుందని వివరించారు. పిజిఏ ప్రపంచంలోని అతిపెద్ద క్రీడా సంస్థలలో ఒకటి. 30,000 మందికి పైగా గోల్ఫ్ నిపుణులతో కూడిన ఈ సంస్థ గోల్ఫ్ అభివృద్ధికి వందేళ్లుగా కృషి చేస్తోంది. పిజిఏ పలు చాంపియన్‌షిప్‌లు, రైడర్ కప్ వంటి టోర్నీలను నిర్వహిస్తోంది. భేటీలో స్టోన్ క్రాఫ్ట్ సిఇఓ కీర్తి చిలుకూరి, అలోక్ తివారి, పిజిఏ ప్రతినిధులు టిమ్ లాబ్, అలెక్స్ హే, డేవిడ్ బ్లమ్, కెన్ సాగర్ ఉన్నారు.

## వ్యవసాయ వర్సిటీ ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన జానయ్య



**మన తెలంగాణ** / హైదరాబాద్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతి గా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శనివారం భాధ్యతలు చేపట్టారు. శ్వవిద్యాలయం పరిపాలనా భవనం లోని ఉపకులపతి ఛాంబర్ లో ఈ కార్యక్రమం జరిగింది.ఇన్ ఛార్జి ఉపకులపతి,రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపుల్ కార్యదర్శి,వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం.రఘునందనరావు ంచి జానయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమయ్యారు. ఇన్నాళ్ళూ ఇన్ ఛార్జి ఉప కులపతి గా విశ్వ విద్యాలయ పనితీరు మెరుగుపర్చటానికి సాధ్యమైనంత క్రిషి చేసానని రఘునందనరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత రంగం అని ఆయన వివరించారు.రైతాంగం,వ్యవసాయ రంగ సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నదని, విశ్వ విద్యాలయం ప్రభుత్వ లక్ష్యాలకి అనుగుణంగా పనిచేయాలన్నారు. అధునాతన టెక్నాలజీలని, డిజిటల్ విధానాలని అందిపుచ్చుకోవాలని రఘునందన రావు సూచించారు. జాతీయ,అంతర్జాతీయ సంస్థల్లోనూ,వ్యవసాయ విశ్వవిద్యాలయం లోనూ ఇప్పటికీ 15 హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించానని ఉపకులపతి జానయ్య తెలిపారు. తాను ప్రతి హోదాను అధికారంలా కాకుండా బాధ్యత గా భావిస్తానని వివరించారు.సమష్టి క్రిషి తో విశ్వవిద్యాలయాన్ని అగ్ర స్థానానికి తీసుకెళదామని జానయ్య పిలుపునిచ్చారు.బోధన,బోధనేతర సిబ్బంది జానయ్యని కలిసి పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు.

## నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు లొంగుబాటు

**మన తెలంగాణ**/భద్రాద్రి కొత్తగూడెం: నిషేధిత మావోయిస్టు పార్టీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల ఏరియాకు చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక దళ సభ్యుడు జిల్లా పోలీసులు, 141 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ అధికారుల ఎదుట శనివారం స్వ చ్ఛందంగా లొంగిపోయారు. ఇం దుకు సం బంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి రోహిత్‌రాజు మీడియాకు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాకు చెంది న పోడియం మంగు అలియాస్ దేవేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, కొరకట్‌పాడు కు చెందిన మడివి అడిమే అలియాస్ అనూష, ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీ తారామరాజు జిల్లాకు చెందిన కుడం సోమల్, నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో బికెఎఎస్ఆర్ డివిజన్‌లో చర్ల ప్లటూన్‌లో సాయుధదళ సభ్యులుగా చేరారని అన్నారు. అనంతరం పొడియం మంగు, అడిమే ఇద్దరూ కలిసి ఏ రియా కమిటీ సభ్యులుగా ప్రమోషన్ పొందారని, ఇప్పటివరకు వీ రు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ చర్ల ప్లటూన్‌లో పనిచేశారని అన్నారు. వీరి ఒక్కొక్కరిపై నా లుగు లక్షల రివార్డు ఉందన్నారు.

## 'బలగం' ఫేమ్ కొమురమ్మకు స్పీకర్ చేయూత

**మన తెలంగాణ** / హైదరాబాద్ : కొద్ది రోజుల క్రితం మంత్రి పొ న్నం ప్రభాకర్ తండ్రి పొన్నం స త్త య్య స్మారక అవార్డు సభలో పా ల్గొన్న శాసన సభాప తి గడ్డం ప్ర సాద్ కుమార్ బలగం ఫేమ్ కొ మురమ్మ, మొగిలయ్యల ఆర్థిక పరిస్థితికి చలించి తన నెల జీతం నుండి రూ. లక్ష ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం మినిస్టర్ క్వార్టర్స్ లోని తన అధికార ని వాసంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ సోద రుడు పొ న్నం రవిచంద్రతో కలిసి కొముర మ్మకి రూ.లక్ష చెక్కును అందచేశారు. కొమురమ్మ స్పీకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగానికి రేవంత్ తూట్లు


• సిఎం తెచ్చిన జిఒ29తో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు అన్యాయం • కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారానే ఉద్యోగుల భర్తీ .. కాంగ్రెస్ ఇచ్చిన కొత్త ఉద్యోగాలేమీ లేవు • రైతుబంధు ఇవ్వకుంటే మంత్రులు, ఎంఎల్‌ఎలను నిలదీయాలి : మాజీ మంత్రి, ఎంఎల్‌ఎ హరీశ్‌రావు



**మన తెలంగాణ**/సిద్దిపేట ప్రతినిధి : బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి, రిజర్వేషన్ల స్ఫూర్తికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్‌ఎ తన్నీరు హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ పాలించిన పదేండ్లలో బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం జరిగేలా జిఒ55 ను అమలు చేశారని కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆ జిఒను రద్దు చేసి 29 జిఒను తీసుకువచ్చారని అన్నారు. దీంతో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ వర్గాల నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. ఓపెన్‌లో బలహీన వర్గాలకు ప్రవేశం లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక వైపు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడాలని దేశవ్యాప్తంగా పర్యటిస్తుంటే.. మరోవైపు సిఎం రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణలో ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఇదంతా రాహుల్ గాంధీకి కనబడడం లేదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ముందుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజ్యాంగాన్ని సరిగ్గా అమలయ్యేలా చూడాలన్నారు. జిఒ 29తో తీరని అన్యాయం జరుగుతుందని తాను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చానన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో చర్చిస్తామన్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా యుపిపిఎస్‌సిలో రిజర్వేషన్‌లు అమలవుతుంటే టిపిపిఎస్‌సిలో ఎందుకు అమలు కావడంలేదని ప్రశ్నించారు. తమ హక్కులను కాపాడాలని విద్యార్థులు రోడ్ల పైకి వస్తే ఉక్కుపాదంతో అణచివేయడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులపై రేవంత్ సర్కార్ కర్కశంగా వ్యవహరించి దాడులు చేస్తుంటే తమ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. నిరుద్యోగుల గొంతుక అన్న కోదండరాంరెడ్డి నేడు ఎంఎల్‌సి పదవి రాగానే ఆ గొంతుక ఎందుకు మౌనంగా మారిందని ప్రశ్నించారు. కోదండరాంరెడ్డితో పాటు రియాజ్, మురళి, నవీన్‌కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి తప్ప విద్యార్థులకు , నిరుద్యోగులకు రాలేదన్నారు. రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్‌లో పదవులు పొందిన ప్రతి ఒక్కరు అశోక్‌నగర్‌కు రావాలనిసవాల్ విసిరారు. విద్యార్థుల ఉద్యమాలను అణచివేస్తామంటే ఆ ఉద్యమం ఉధృతమవుతుందని అన్నారు. పోలీస్ బలగాలు, లాఠీచార్జీలు, ఇనుప కంచెలతో విద్యార్థులను అడ్డుకోలేరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల వారికి దగా చేశారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వానాకాలం రైతు బంధు డబ్బులను జమ చేయడం లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. లక్ష యాభై వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామన్న రేవంత్ రెడ్డికి రైతు బంధు వేయడానికి పైసలు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అని అన్నారు. రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్‌సి ఫారూఖ్ హుస్సేన్ , నాయకులు కడవేర్గు రాజనర్సు, వేలేటి రాధా కృష్ణ శర్మ, పాల సాయిరాం, గుండు భూపేష్, మేరుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చకు నేనొస్తా

• హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరిస్తున్నా • గత పదేళ్లలో తెలంగాణను మొత్తం దోచుకుంది బిఆర్‌ఎస్ వాళ్లే • ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శ



**మనతెలంగాణ**/హైదరాబాద్:మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై హరీష్ రావు సిఎం రేవంత్ రెడ్డి ఇంటికి వస్తానని సవాల్ విసిరారని, హరీష్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, హరీష్ రావు సవాల్‌కు సిఎం రేవంత్ రెడ్డి రావాల్సిన అవసరం లేదని, తాను చర్చకు వస్తానని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రతిష్టను దిగజార్చడానికి హరీష్ రావు, కెటిఆర్‌లు మాట్లాడుతున్నారని ఆయ న ఆరోపించారు. మూసీ రివర్ ఫ్రంట్‌లో లక్షా యాభై వేల కోట్ల దోపి డీ జరిగిందని ప్రజలను కెటిఆర్, హరీష్ రావు లు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కెసిఆర్, కెటిఆర్,హరీష్ రావులు నీతి మంతులం అంటున్నారని, వాళ్లే నిజాయితీగా పాలన అందిస్తామంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో తెలంగాణను మొత్తం దోచుకుంది వాళ్లేనని, రాజకీయంగా దివాలా తీసింద్రు కాబట్టి వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. దేశంలోనే సంపన్న ప్రాంతీయ పార్టీగా బిఆర్‌ఎస్ ఎ లా ఎదిగింది, దేశం లో అత్యధిక ఆదాయం కలిగిన ప్రాంతీయ పార్టీల్లో బిఆర్‌ఎస్ అ గ్రస్థానంలో ఎలా నిలిచింది. మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో డ బ్బులను విచ్చలవిడిగా డబ్బులను ఎలా వెదజల్లా రు, ఆ పైసలన్నీ ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని మంత్రి జూపల్లి బిఆర్‌ఎస్ నాయకులను డిమాండ్ చేశారు.

### రాష్ట్రం రాకముందు రాష్ట్ర ఆదాయం ఎంత? అప్పు ఎంత?

రాష్ట్రం రాకముందు రాష్ట్ర ఆదాయం ఎంత? అప్పు ఎంత? ఎ వరెవరు ఎంత దోచుకున్నారన్న దానిపై చర్చ చేద్దామని ఆయన సవాల్ చేశారు. లాల్ బహదూర్ స్టేడి యంలో మీడియా సమక్షంలో 50 వేల ప్రజలు చూసే విధంగా ఈ చర్చ చేద్దామని జూపల్లి బిఆ ర్‌ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని, బిఆర్‌ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలు, దోపిడీని రుజువు చేస్తానన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యే కాకుండా హరీష్ రావు మంత్రి అయి డాన్స్ వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. పది నెలలు అయినా ఇంకా ఓటమిని బిఆర్‌ఎస్ వాళ్లు అంగీకరించ

## బొగ్గు ఉత్పత్తికి ఆధునిక మైనింగ్ టెక్నాలజీ ఊతం

సింగరేణి డైరెక్టర్‌తో ఆస్ట్రేలియా మైనింగ్ టెక్నాలజీ కంపెనీ సభ్యుల భేటీ



**మన తెలంగాణ**/భద్రాద్రి కొత్తగూడెం : బొగ్గు ఉత్పత్తి, లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ న్యూ సౌత్ వేల్స్ మైనింగ్ టెక్నాలజీ కంపెనీల సభ్యుల బృందం సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్‌రెడ్డితో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సంస్థలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా తదితర విషయాలను జిఎం సిపిపి మనోహర్ వారికి వివరించారు. అనంతరం డైరెక్టర్ (పా) మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లో విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిఎంలు డివిఎస్ సూర్యనారాయణ రాజు, సాయిబాబు, రఘురాంరెడ్డి, రాంకుమార్‌రావు, ఆస్ట్రేలియా బృందం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ 8కి వాయిదా

**మన తెలంగాణ**/హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో సిబిఐ దాఖలు చేసిన చార్జిషీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. లిక్కర్ కేసు సిబిఐ చార్జి షీట్‌పై జరిగిన విచారణకు ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఎంఎల్‌సి కవిత, ఇతర లిక్కర్ కేసు నిందితులు వర్చువల్‌గా హాజరయ్యాయి. శనివారం సిబిఐ చార్జిషీట్‌పై విచారణ జరిపిన స్పెషల్ కోర్టు జడ్జి కావేరి భవేజా అనంతరం కేసును వాయిదా వేశారు. తదుపరి కేసు విచారణ నవంబర్ 8వ తేదీన చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. కాగా గత విచారణలో నిందితులకు సిబిఐ ఇచ్చిన చార్జిషీట్ కాపీలు సరిగా లేవని న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. తమకు అందజేసిన చార్జిషీటు కాపీల్లో చాలా పేజీలు ఖాళీగా ఉన్నాయని కవిత తరఫు న్యాయవాది మోహిత్ రావు కోర్టుకు వెల్లడించారు. సరైన పత్రాలను అందించాలని రౌస్ అవెన్యూ కోర్టు సిబిఐని ఆదేశించింది.

## రిజర్వేషన్లపై బీసీ కమిషన్ కార్యాలయంలో మేధావుల భేటీ

**మన తెలంగాణ** / హైదరాబాద్ : తెలంగా ణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఖైరతాబాద్‌లోని తన కార్యాలయంలో శనివారం బీసీ మేధావుల సమావేశాన్ని నిర్వహించిం ది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను నిర్ణయించడంపై అభిప్రాయాలు మరియు సలహాలను సేకరించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. రిజర్వేషన్ల నిర్ధారణకు కుల సర్వే డేటా ప్రాతిపదికగా ఉండాలని, వారి జనాభాకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను నిర్ధారించేందుకు, న్యా య పరిశీలనను తట్టుకునేందుకు అధ్యయనంలో అడుగడుగునా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కుల సర్వే, సమాచార సేకరణ ప్రశ్నాపత్రం, ఎన్యూమరేటర్ల ఇంటి సందర్శ న వివరాలు, సర్వే సమయంలో సరైన సమాచారం అందించాల్సిన ఆవశ్యకతపై విస్తృత ప్రచారం ద్వారా సామాన్య ప్రజలకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని సూచించారు. మేధావుల సూచనలను పరిగణనలోకి తీ సుకుని ముందుకు వెళ్తామని కమిషన్ చైర్మ న్ జి. నిరంజన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, మాజీ ఎంపీ వి. హనుమంత రావు, జస్టిస్ చంద్ర కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికా రి చిరంజీవులు, డాక్టర్ పి.వినయ్ కుమార్, ప్రొ. మురళీ మనోహర్, ప్రొ. తిరుమలి, ప్రొ. సింహాద్రి, టిపిసిసి మేధావుల సెల్ అధ్యక్షులు ఎం. శ్యామ్ మోహన్, ప్రొ. బాగయ్య, డా. షేక్ అబ్దుల్ ఘని తదితర ప్రముఖ మేధావులు ఈ సమావేశంలో పాల్గొని తమ సూచనలను అందించారు.


**Mahindra FINANCE**

రిజిస్టర్డ్ ఆఫీస్: గేట్‌వే బిల్డింగ్, అపోలో బందర్, ముంబయి-400001
కార్పొరేట్ ఆఫీస్: బి వింగ్, 3వ అంతస్తు, అగస్త్య కార్పొరేట్ పార్క్, పిరమల్ అమితి బిల్డింగ్, కమాని జంక్షన్, కుర్లా వెస్ట్ ముంబయి-400070

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన (రూల్ 8(6) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI ACT") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని రూల్ 8(6) క్రింద బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/NBFC)కు తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను (ఇకముందు **"ఆస్తి"** గా రెఫర్ చేయబడును) రూల్స్‌తో చదువబడుతూ SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకుని ఈ క్రింద వివరముగా తెలిపినట్లు బ్యాంక్‌కు చెందిన బకాయిలు + వడ్డీతో క్రింద తెలిపిన ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం బిడ్లు కోరుట ద్వారా రూల్స్ 8 & 9 క్రింద సదరు ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన రికోర్స్ పద్ధతి కాకుండా విక్రయించబడును.

**పార్టీల, రావలసిన బకాయిలు మరియు ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ**

| రుణగ్రహీత & తనఖాదారు(లు)ల పేరు | డిమాండ్ చేసిన మొత్తం, డిమాండ్ నోటీసు తేది & స్వాధీనతా నోటీసు తేది | ఆస్తి తనిఖీ తేది & సమయం | డాక్యుమెంట్స్‌తో పాటు బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది | ఇ-వేలం తేది & సమయం | రిజర్వు ధర, ధరావత్తు & బిడ్డు పెంపుదల మొత్తం | అధీకృత అధికారి పేరు, సంప్రదించాల్సిన నెం. & ఇ-మెయిల్ ఐడి |
|---|---|---|---|---|---|---|
| 1. మెస్సర్స్ శ్రీ వాసవి దాల్ మిల్ (రుణగ్రహీత) & 2. శ్రీ నాగార్జున రావు లగడపాటి (తనఖాదారు) | డిమాండ్ చేసిన మొత్తం తేది: 08.06.2022 నాటికి రూ. 36,91,109.89 (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొంభై ఒక్క వేల నూట తొమ్మిది మరియు పైసలు ఎనభై తొమ్మిది మాత్రమే) 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది: 30.06.2023 స్వాధీనతా తేది: 24.05.2024 | 18.11.2024 నుండి 22.11.2024 వరకు ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య | 24.11.2024 | ఇ-వేలం తేది: 25.11.2024 ఇ-వేలం సమయం: ఉ॥ 10.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల వరకు | రిజర్వు ధర: 1,60,00,000/- (రూపాయలు ఒక కోటి అరవై లక్షలు) ధరావత్తు సొమ్ము: రూ. 16,00,000/- (రూపాయలు పదహారు లక్షలు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్షా మాత్రమే) | శ్రీ వి.ఎస్. సాయి గణేష్ వెలమూరి, డోర్ నెం. 1-56-7, ప్లాట్ నెం. 8, ఎంఐజి 1, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, +91 871229931. VELAMURI.SAI@mahindra.com మిస్ తృప్తి పర్వది "బి" వింగ్, 3వ అంతస్తు, అగస్త్య కార్పొరేట్ పార్క్ పిరమల్ అమితి బిల్డింగ్, సుందర్‌బాగ్ లేన్, కమాని జంక్షన్, కుర్లా వెస్ట్, ముంబయి-400070, +91 9158356607. PARVADI.TRUPTI@mahindra.com శ్రీ దీపక్ వహ్లే "బి" వింగ్, 3వ అంతస్తు, అగస్త్య కార్పొరేట్ పార్క్ పిరమల్ అమితి బిల్డింగ్, సుందర్‌బాగ్ లేన్, కమాని జంక్షన్, కుర్లా వెస్ట్, ముంబయి-400070, +91 9975421187. wavhale.deepak@mahfin.com |

**ఆస్తి(లు) ల వివరములు: ఐటం నెం. 1:** ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం, గుంద్రాతిమడుగు రెవెన్యూ లోని సర్వే నెం. 242/^A లో 603-00 చ.గ.ల మొత్తం ఓపెన్ సైట్‌లో 2800.00 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో డోర్ నెం. 7-36 ఆవరణములో మెషినరీ మరియు అన్ని ఫిక్చర్లతో కలుపుకొని జి.ఐ. షీట్ రూఫ్ కలిగిన దాల్ మిల్ యావదాస్తి శ్రీ నాగార్జున రావు లగడపాటికి చెందియున్నది. సరిహద్దులు: తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్, పడమర: ప్రతిపాదిత రోడ్డు, దక్షిణం: ఆయిల్ మిల్ షెడ్ మరియు ప్రదేశముతో పాటు లగడపాటి నాగేశ్వర రావు యొక్క ఆస్తి వాటా, ఉత్తరం: రైల్‌మిల్ షెడ్డు మరియు ప్రదేశముతో పాటు లగడపాటి నాగేశ్వర రావు యొక్క ఆస్తి వాటా.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు https://www.mahindrafinance.com/sme-loans/auction-notices వద్ద ఏర్పాటు చేసిన లింకును రెఫర్ చేయడమైనది లేదా అధీకృత అధికారులు/ సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ బాలాజీ మన్నూర్, మొబైల్ నెం. 7977701080, ఇ-మెయిల్ ఐడి: Mannur.govindarajan@c1india.com.

తేది: 18.10.2024
ప్రదేశము: ఖమ్మం
సం/- అధీకృత సంతకందారు
మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

ఎస్‌వి ఎస్‌విఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ (లిక్విడేషన్ ఉన్నది)
రిజిస్టర్డ్ ఆఫీస్ - ప్లాట్ నం. 31, ఫేజ్ - 1, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500038.
గౌరవనీయ నేషన్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్‌చే నియమించ బడిన లిక్విడేటార్ ద్వారా ఎస్‌వి ఎస్‌విఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ యొక్క నిర్వహణలో ఉన్న కంపెనీ అమ్మకం. ఇ-వేలం ప్లాట్ ఫారం https://www.bankeauctions.com ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం నిర్వహించబతుంది.
(రూ. లక్షలలో)

| నం. | ఆస్త వివరణ | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|
| 1 | కంపెనీ - నిర్వహణలో సంస్థగా | 1800.00 | 180.00 |
| 2. | బిడ్ల దాఖలుకు ఆఖరి తేది | 03.11.2024 న సా॥ 5.00 గం.లకు | |
| 3. | బయానా దాఖలుకు ఆఖరి తేది | 18.11.2024 న సా॥ 5.00 గం.లకు | |
| 4. | ఇ-వేలం తేది మరియు సమయం | 20.11.2024 న ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.00గం.ల వరకు | |
| 5. | ఇతర వివరాల కొరకు లిక్విడేటర్‌కు మొబైల్ పై సంప్రదించవలెను లేదా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్‌కు లాగాన్ కావలెను. | మొబైల్ నం. 7032808974 or liquidation.svsvs@gmail.com Or Log on to: https://www.bankeauctions.com | |

తేది: 20.10.2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- శ్రీ గొల్లా రమకాంత్ రావు, లిక్విడేటార్